కథానిక

పి. ఏ. రాజు

# నమ్మకం

అందరం మా అలవాటు ప్రకారం ఊరవతల హైస్కూలు మైదానంలో కలుసుకున్నాం మేతకని

ఆ ఊరి పశువులతో సరిపోలిస్తే నా పరిస్థితి వేరు. ఆకలి, దప్పి గొడవే నాకులేదు. మా యజమాని కొడుక్కి నేనంటే చెప్పలేనంత మక్కువ. ఎవరెవరి పొలాల్లోని పచ్చగడ్డో, పంటకురాబోయే పెసరచేనో కోసి నా ముందు కుప్పలు తిప్పలుగా కుమ్మరిస్తూ ఉంటాడు. అందుకని యిలాంటి సమయాల్లో మేతమీద కాక కబుర్లవైపు నామనసు తూగిపోతూ ఉంటుంది. ఎవరితో ముందు మాట్లాడాలా అనుకుంటూ ఉండగా నాప్రక్కన మేస్తున్న ముసలిగేదె బారడంత మైదానాన్ని హఠాత్తుగా ఖరాబు చేసింది. నాకు ఒళ్లు మండి "నీకేం మతిపోయిందా? పిల్లల ఆట స్థలాన్ని పాడుచేసేస్తావా?" అని గసిరాను.

ఆ గేదె చూపుకి నీరసంగా ఉన్నా చిరాకులో చిన్నదేంకాదు, వెంటనే "ఏంది యిది వాళ్ళ తాతగారిసొత్తు, మనది కాకపోయిందా? ఈ మైదానం ఆట గురించే అయితే ఎదుంకురోజూ ఆడుకోరుపిల్లలు? ఆడుతూ ఉంటే యిలా గడ్డి, గత్తరా యెందుకుంటుంది? ఊరకనే ఇలా ఉంచే కంటే గడ్డి బీడుగా మన పశువులకు కేటాయిస్తే ఈ మనుసులకి పాలూ, పుణ్యం రెండూ దక్కేవికదా" పుసులు కట్టిన కళ్ళను మిటకరిస్తూ గుక్కతిప్పకోకుండా జవాబిచ్చింది గేదె.

'ఏంటి విశేషం, నీధోరణి సామ్యవాద సరళిలో సాగుతుందేఅని అనాలనుకున్నాను. కాని మాలో మాకు అనవసరంగా వర్గ కలహాలు మొలకెత్తుతాయని భయపడి కొంచెం సానుభూతిగా 'ఒంట్లో బాగాలేదా? చాలా డీలాగా ఉన్నావే' అంటూ విషయం మార్చాను.

'డీలా యేమిటి, పండక్కి ఉరకా, బరకా మెక్కేసుంటుంది కాబోలు. అజీర్తి తగులుకుంది.' నా ప్రక్కనున్న పుల్లావు నోరు పారేసుకుంది.

నిజం ఒప్పుకోవద్దూ, యీ పుల్లావుకి దాని యజమానురాలిలా నోటిదురుసుతనం ఎక్కువ. పాపం దీన్ని అనాల్సిన పనేలేదు. ఆ దొడ్డి వాతావరణమేఅంత. అతగాడు ఈమధ్యే గ్రామసర్పంచయ్యాడు. దాని ఊతతో తరవాత చిన్న వ్యాపారమూ ప్రారంభించాడు. అతని చేతిలో కొత్తనీటిలోనిపిత్తపరిగెల్లా పైసా గిలగిల్లాడ్డంమొదలైంది దాంతోఅతగాడు

పట్టణం పట్టి, పల్లెకి చుట్టమైపోయాడు. పెళ్ళాం గొడవ చేస్తే నోరు ముయ్యమని ఎడాపెడా నాలుగు తగిల్నిస్తాడు. దెబ్బలకితట్టుకోలే . మొగుడున్నంతసేపూ మౌనంగా ఉంది, అతడు పట్టణం పోంగానే యిరుగుపొరుగు వాడ్ని నానా దుర్భాషలాడుతుంది. వాళ్ళు తన మొగుడితో చాడీలు, పోటీలు చెప్పేసేరని అడిపోస్తూ ఉంటుంది, వాడి పెళ్ళాం. ఆ ఇంటికి వెళ్ళిన క్షణంనుంచీ ఈ పుల్లావు దాని యజమానురాల్ని అనుకరించడం ప్రారంభించింది. అయితే ఈ పరిస్థితిని, ఈ వెనకటి తతంగాన్ని గేదె యెలా గ్రహించగలదు? గ్రహిస్తే మాత్రం పుల్లావు పుల్లవిరుపు మాటల్ని సహించే అవసరం దానికేం వచ్చింది? అందుకని మోరవంచి, ఊపిరి బిగబెట్టి పుల్లావు డొక్కలో గట్టిగా ఒకపోటు పొడిచింది దాంతో 'అంబా' అంటూ అల్లంత దూరాన పడిపోయింది. పుల్లావు మరి నిజం చెప్పాలి కదా, ఆ పోటు దవరుకి నా తోకా కొంచెం తడైంది. దాని పుణ్యమా అని గేదె అంతటితో ఆగిపోయింది. 'హమ్మయ్య' అనుకుని 'ఊరకనే నోరు పారేసుకున్నందుకు తగిన శిక్షే అనుభవించింది పుల్లావు' అనుకున్నాను ఈ పుల్లావు ఎప్పుడూ యింతే పెంటమీద్ది యింటిమీదికి తెచ్చుకుంటుంది. దీని సరసన తింటే నాకూ క్షేమం కాదని ప్రక్కన హాయిగా నెమరువేసుకుంటున్న లక్ష్మావు చెంతకుచేరి 'పండగ' విశేషాలేమిటని పలుకరించాను.

పాపం అంతవరకూ అనుభవించిన వటరితనానికి విసిగిపోయి దాన్నట్టు నెమరివేసు వెంటనే ఆపేసి, తోకతో చెవుతో ఈగల్ని తోలుకుంటూ, దగ్గరగా వచ్చి 'ఏం చెప్పేది? పండగనాడూ పస్తు తప్పనేదు'-నిర్లిప్తంగా అంది. మా గోవులగోపన్న యింకా రాదని గ్రహించి ఎందుకు పస్తుంకాల్సివచ్చిందో కొంచెం వివరంగా చెప్పమన్నా. వెంటనే లక్ష్మావు మరింత దగ్గరకు వచ్చి నా మోర దగ్గర మోర పెట్టి నా పొట్ట గురించే అయితే యింతగా విలపించే దాన్ని కాదు. నా బిడ్డని బలవంతంగా బలిగొన్నారనీ కాదు..' అని చెప్పడం ప్రారంభించేసరికి యిదేదో పెద్దకథలాగే ఉందనుకుని 'అయ్యో కష్టం, మరి' అంటూ కొంచెం జాలిని కనబరచాను.

'నన్ను సొంత సంతానం నాగ సూసుకుంతున్న మా అచ్చెయ్యా, లచ్చమ్మకు దూరమైపోయన్ను, ఆలబతుకూ నాలాగే మట్టిపాలై పోయింది. ఈ లోకంలోని అంతకాలూ, యవ్వారాలు సూత్తూ వుంటే ఈ మనుసులు కంటే మనవే సాల నయ్యం అని అనుకుంతన్నాను.'

'ఆ సంగతి మన నోటితో ఎందుకు అనడం లెద్దు; అయినా నీ కథ మొదలే పెట్టలేదు.' 'అయెందుకు నెద్దూ, పండగ పూట కష్టాలని నెమరేసుకోవడం?'

'అహా అలా వీల్లేదు. నీ కథ మామూలి కథలా లేదు, మనలో మనం గాక యింకెవరితో మనకష్టాల్ని గురించి చెప్పుకుంటాం?'

అలా అనేసరికి లక్ష్మావూ కష్టాల్ని కడుపులో దాచుకోలేక 'అయితే మరి

సెవొగ్గి య్యను అంటూ తన కరుణ గాథని చెప్పసాగింది.

'నాను పెద్దనోరిగిట్లోనే పుట్టాను. పెద్దోల దాహం పెద్దగా ఉంటుందన్న సామెత నాగనాకు గుర్తుకొడు పాలించకుండానే మా అమ్మ పొద్దుగుని పిదసలా పిండేస్తూ ఉండేవారు పోని గడ్డిపరకలైనా ఏసేవారు కాదు. ఆరునెల్లు తిరక్కుండానే తల్లీ పిల్లా యిద్దరం కంది కంపల్లా యెండిసన్నగా అయిపోయాం. వెంటనే సంతకితోలి మమ్మల్ని అమ్మేసారు. నన్ను మాత్రం ఈ ఊరి, అచ్చయ్య గాడు అప్పసేసి కొనుక్కున్నాడు అదిదీ కూలి బతుకే, అయినా నా కూటికి నోటు దానివ్వనేదు. మా లచ్చమ్మకి నేనంటే ఒల్లమాలిన పేమ కమ్మని గరికల్లూ, కడుపునిండా గంజినీళ్లు పెట్టేది దాంతో గుమ్మడిపండులా ఒల్లు సేసాను. కడుపూ పండింది। పండూ దిగింది. నేనొక తల్లినైపోయాను. ఆరోజు ఆపేటంతా పండుగే అనుకో. మాలచ్చి గడప గడపకీ జున్నుముక్క పంచింది. ఆలందరూ దాన్ని ప్రసాదంలా కల్లకద్దుకొని తిన్నారు. నా యజమాని రుణం తీర్సుకోడానికే అన్నట్టు నావొల్లంతటనీ పొద్దుగు సేసి బోలెడుపాలు గుమ్మరించేదాన్ని...

ఇంకేం నీ అచ్చయ్య ఇల్లంతా దబ్బున్నమాటే।

రామ రామ అలా అనకు నీ నాలికి తొందైపోగల్దు. ఆలకి అలాటి యాపార బుద్ధుల్లేవు. అయినా పెద్దకులత్తులు హరిజనపేటలో పల్లికెక్కగా పాలు కొంతారాయేంటి? ఒకపూట పాలు నా బిడ్డకే ఒగ్గేసేవాడు అచ్చయ్య. రెండోపూటపాలు తోడేసి, కడివెడు సల్లసేసి ఇరుగుపొరుగోళ్లకి పోసేది. మంచంపట్టిన ముసలోళ్లు, రొమ్ముపాలు సాలని సంటోల్ల పాలిట నిజంగా మా లచ్చమ్మ లచ్చిమీ దేవే అయింది. అలా అందరూ పొగిడేసరికి నాదేం వుంది, మాలక్కావు దయ గాని అని నవ్వేసేది లచ్చమ్మ ...'

అహా!అలాంటి ఉపకారభావం పెద్దోలందరికీ ఉంటేయెంత బావున్ను.

'నిజవే అనుకో. అల ఆనందం సూస్తూ ఉంటే కలకాలం ఆదొడ్డిలోనే ఉండిపోవాలని కోరుకుంతూ ఉండేదాన్ని కాని మనకోరికలు అన్నీ ఈడేరతాయా సెప్పు?'

'ఏం నీదూడ చచ్చి పోయిందా?' అన్నాను.

ఛా!నీ జిమ్మబడ. ఎంత వొగాయిత్తం మాట అన్నావు?– కస్సుమంటూ సీంగ పడిపోయింది లక్కావు.

'ఆ పొరబడ్డాను:లెంపలు వాయించుకుంటానులే. నాబిడ్డ హఠాత్తుగా గతయేడాది చచ్చిపోయాడు కాబట్టి నా మనస్సు అలా ఊహించింది. అంతేమరి' సంజాయిషీ యిచ్చుకున్నారు

'నాబిడ్డకేం. బసవడిలా బొద్దుగా ఉండేది. దాంతో ఊరూ వాడా ఎక్కడ యిన్నా నాపేరే; నాకీరితే. నెమ్మదిగా యిదంతా ఈవూరి కామందుగారి పెళ్లాం సెవిలో పడింది. ఆయమ్మ బిడ్డల్నికన డానికే కాని సాకడానికి అమ్మకాదునే. పట్టణం నుంచి సదువుకొని వచ్చిందట మరి. తన బిడ్డ పాలుకని నన్ను దొడ్డితో కట్టించమని మొగుడకి ఆర్డరు యిచ్చింది. యెంటనే కామందు అచ్చయ్యకు కబురు

 ...ages a

ప:పి అర్ధాంతరంగా అప్పును సెల్లించ మన్నాడు. కాళ్లా,యేళ్ళా పడి మరొక యేడాది గడపమన్నాడు యీ ల్లేదని నన్నూ, నాబిడ్డని బరబరా యీడ్సించి తన దొడ్డిలో కట్టించేసిండు. అంతే నాబం గారంనాంటి బతుకు మట్టిపాలై పోయింది. యేలకి మేత ఉండేదికాదు. కుడితినీలకే వాసిపోయానంటే నమ్ము. పొదుగును మాత్రం మూడుపూటలూ పిడస గుడ్డలా పిండించేస్తూ ఉండేవారు. ఆ అమాసకు వొచ్చానో నేదో యీ అమాసకు నాబిడ్డ గిలగిల తన్నుకొని ప్రాణం ఒగ్గేసింది— లక్ష్మావుజలజలా అశ్రువులు రాల్చింది.

'అయ్యో యెంత ఘోరం, నీ బిడ్డ ఉసురు ఆడిబిడ్డకి తగల్తుంటావా?' అన్నాను.

'అలాంటి శాపనాకారాలు మన పశువుల కెందుకు నెద్దు మరింత పాపం. నేనెంత గోవునైనా ఒల్లు మండింది. పొదుగులో సేయిపెట్టేసరికి ఫెడేలుమని తన్నేసేదాన్ని. దాంతో బసిత్తో బాది, బాదికాళ్ళకి బందనాలుయేసేసి పొదుగు పిండేవారు. ఆల అగ్యానానికి నవ్వొచ్చేది'

'ఏం ఎందుకని?'

'మనసైతే గదా, పాలివ్వడానికి. నేను మిసన్నా యేంటి?'

అయ్యో నీలాంటి కష్టాలు యింకెవరికీ రాకూడదు మరి. ఈలు ఏం మనుసులు. అనవసరంగా కందిరీగల తుట్టని కదిపినట్టు నీ కష్టాల గాథని జ్ఞాపకం చేసాను. మరేమీ అనకోక, అన్నాను. అప్పటికే గోపన్న వచ్చేసే వేళైంది.

దానికేం గాని, నాకథ నా ఒక్కదాని కథే అనుకోకు అంటూ కంట తడి బెట్టింది లక్ష్మావు.

ఇంతలో మాగోపన్న గేదెమీద కూర్చుంటూ అపర యముడిలా మిగిలిన పశువుల్ని అదిలించుకుంటూ రావడం చూశాను. మంచికాలం రాబామరి అనుకుంటూ బంజరు వైపు ప్రయాణం సాగించాం నేను లక్ష్మావూ కలిసి

## నగ్నసత్యం

మూడాసుల్లో
రేసుల్లో
మా పచ్చి నెత్తురు పచ్చ పచ్చగా
మా రెక్కలు
మీ బొక్కసాల్లో రొక్కం
మా డొక్కంతా పొడుచుకు తిని
మా బొక్కల్ని మీరు గిరవాటేసినా
బొక్కా బొక్కా ఒరుసుకొని
భాసిస్తూ భాస్వరాలు మీకు
భయోత్పాతం కల్గిస్తాయి సుమా.
ఇన బింబాన్ని పదమటి కొండ
మింగానని మిడిసి పడ్డా
కొండ గుండెల్లో అది
రగుల్తూనే వుంటుందనిమాత్రం మరవకు

—వరప్రసాద శివకుమార్